


కొత్త నీటి మోటారు ఏర్పాటు

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
గురువారం 28 మే 2026 పేజీలు : 14




### పాలకవీడు పోలీసుల కట్టడి

# ముట్టడి తనిఖీలు

**పాలకవీడు, మే 27(ప్రజా జ్యోతి ):**

ప్రజలకు మెరుగైన భద్రత కల్పించడం లక్ష్యంగా, బక్రీద్ పండుగ సందర్భంగా గోవులు, పశువుల అక్రమ రవాణా నిరోధంలో భాగంగా పాలకవీడు పోలీస్ స్టేషన్ పరిధిలోని జానపహాడ్ బ్రిడ్జ్ వద్ద మంగళవారం కట్టడి ముట్టడి, నాకాబంది కార్యక్రమం నిర్వహించినట్లు ఎస్సై తెలిపారు. జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ ఆదేశాల మేరకు చేపట్టిన ఈ తనిఖీల్లో ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించినట్లు పేర్కొన్నారు. పశువులు, గోవుల




అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా ఉంచడంతో పాటు పేలుడు సామాగ్రి, మారణాయుధాలు, గంజాయి వంటి మత్తు పదార్థాల తరలింపుపై కూడా తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ పోలీస్ సేవలు అందిస్తున్నామని ఎస్సై పేర్కొన్నారు.

## బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శిగా చింతకాయల ఝాన్సీ



**హాలియా,మే27(ప్రజా జ్యోతి)**

భారతీయ జనతా యువమోర్చా తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా అనుముల మండలం శ్రీనాధపురం గ్రామానికి చెందిన చింతకాయల ఝాన్సీ నియమితులయ్యారు.రాష్ట్ర అధ్యక్షుడు గుండె గణేష్ గురువారం అధికారికంగా ప్రకటనలో వెల్లడించారు.ఝాన్సీ ప్రస్తుతం ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఫిలాసఫీ ప్రథమ సంవత్సరం చదువుతున్నారు.గతంలో జాతీయ కార్యసమితి సభ్యురాలిగా కూడా పని చేసిన అనుభవం అంకితభావంతో పని చేయడం వల్ల లభించినట్లు తెలుస్తోంది.

### కార్మికుల భద్రతే ధ్యేయంగా ప్రతి

# ఒక్కరూ కృషి చేయాలి

**జిల్లా కలెక్టర్, జిల్లా సంక్షోభ (క్రైసిస్) కమిటీ చైర్మన్ బి. చంద్రశేఖర్**

**నల్గొండ మే 27(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

పరిశ్రమలలో పనిచేసే కార్మికుల భద్రతే ధ్యేయంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్, జిల్లా సంక్షోభ (క్రైసిస్) కమిటీ చైర్మన్ బి. చంద్రశేఖర్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి క్రైసిస్( సంక్షోభ) కమిటీ సమావేశం జరిగింది. జిల్లాలోని పలు పారిశ్రామిక యాజమాన్యాలు, ట్రాన్స్పోర్ట్, లారీ అసోసియేషన్, ఎన్ డి ఆర్ ఎఫ్, ఫైర్, పోలీస్, రెవెన్యూ, తదితర శాఖల అధికారులు, లారీ అసోసియేషన్, ఐఎన్టీయూసీ సంఘాల ప్రతినిధులు హాజరైన ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇటీవల నల్గొండ జిల్లా లోని పరిశ్రమలలో సంభవించిన ప్రమాదాలను ప్రస్తావిస్తూ ...మిగతా 2లో



### గ్రామాల అభివృద్ధికి మహిళా

# సంఘాలు కీలక పాత్ర




## బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

నల్లగొండ మే 27, (ప్రజా జ్యోతి): బక్రీద్ 'ఈద్–ఉల్–అజ్హా' పండుగ సందర్భంగా రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలోని ముస్లిం సోదర సోదరీమణులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ప్రవక్త ఇబ్రహీం అలైహిస్సలాం త్యాగం, విశ్వాసం, మానవతా విలువలను స్మరించుకుంటూ జరుపుకునే బక్రీద్ పండుగ సమాజానికి ఐక్యత, సహనం, పరస్పర ప్రేమాభిమానాల సందేశాన్ని అందిస్తుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. ఈ పవిత్ర పండుగ ప్రతి కుటుంబంలో ఆనందం, శాంతి, సౌభాగ్యాలను నింపాలని ఆకాంక్షించారు. రాష్ట్ర ప్రజలంతాసుఖసంతోషాలతోఆరోగ్యంగా ఉండాలని ప్రార్థిస్తున్నట్లు మంత్రి తెలిపారు.



# ఎమ్మెల్యే వెంకట్రామిరెడ్డిని కలిసిన బిజెపి నాయకులు



ఆలేరు మే 27 ప్రజా జ్యోతి

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో ధాన్యం కొనుగోలు కేంద్ర పరిశీలన కార్యక్రమంలో నిజాంబాద్ ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి నీ ఆలేరు మండల బీజేపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పార్టీ బలోపేతంపై చర్చ జరిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పూజారి కుమారస్వామి గౌడ్, నాయకులు బుగ్గ దయాకర్, నరేందర్ ,రాజు, పాల్గొన్నారు.

# ఖరీఫ్ లో ఆ 8 రకాల వరి ధాన్యాలను సాగు చేయాలి

**- ఇంచార్జ్ ఏ డి ఏ ఋష్యేంద్రమణి**



మిర్యాలగూడ,మే 27, ( ప్రజాజ్యోతి ): మిర్యాలగూడపట్టణంలోని విత్తనాలదుకాణాలను బుధవారంమిర్యాలగూడ వ్యవసాయ శాఖ ఇంచార్జి అసిస్టెంట్ డైరెక్టర్ ఎం. ఋష్యేంద్రమణి తనిఖీ చేశారు. పట్టణంలోని తెలంగాణ సీడ్స్ తదితర షాపుల్లో పరిశీలించిన అనంతరం ఆమె మాట్లాడుతూ వానాకాలం ( ఖరీఫ్ ) సాగు ప్రమోషన్ లో 8 వరి రకాలను మాత్రమే సాగు చేయాలని కోరారు. వాటిలో 1)140 రోజుల నుండి 150 రోజులకు కోతకు వచ్చే బిపిటీ 6204 సాంబమసూరి రకం, 2)120 నుండి 125 రోజులకు వచ్చే తెలంగాణ సోనా (ఆర్ఎన్ఆర్-15048), 3)120 నుండి 125రోజులలో వచ్చే కెఎన్ఎం 1638, 4) 130 నుండి 135 రోజులకు వచ్చే జైశ్రీరాం, 5) 135 నుండి 140 రోజులకొచ్చే హెచ్ఎంటీ, సోనా, 6) 125నుండి 136 రోజులకు వచ్చే డబ్ల్యూజిఎల్ 962, 7) 140 నుండి 145 డబ్ల్యూజిఎల్ 44(సిద్ది), 8) 120 నుండి 125 రోజులకు వచ్చే జెజిఎల్ 1798 రకాలు సాగు చేసుకోవాలన్నారు . సన్న ధాన్యం పండించి లాభం పొందాలన్నారు.

## విజయవంతంగా ముగిసిన హాకా వరి ధాన్యం కొనుగోలు కేంద్రం

నాంపల్లి, మే,27(ప్రజాజ్యోతి): మండలంలోని పెద్దాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన హాకా దొడ్డు, సన్నాలు వరి ధాన్యం కొనుగోలు కేంద్రం విజయవంతంగా నిర్వహించినట్లు ఇంచార్జి డాక్టర్ గాలెంక విజయ్ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దొడ్డు రకం వరి ధాన్యం 62 లారీలు 441 రైతుల దగ్గర నుంచి 17735, 60 క్వింటాలు కొనుగోలు చేయగా, సన్నాలు ధాన్యం 1 లారీ 10 మంది రైతులు 280.80 క్వింటాళ్లు కొనుగోలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లారీ ట్రాన్స్పోర్ట్ వెంకటరమణ, లారీ ట్రాన్స్పోర్ట్ సబ్ కాంట్రాక్టర్ రాజలింగం, కమిటీ సభ్యులు డాక్టర్ గాలెంక ఇందిర, భవాని బూచమ్మ వెంకటమ్మ, రైతులు, హమాలీలు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

ఆలేరు మే 27 ప్రజా జ్యోతి

అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆలేరు శాఖ ఆధ్వర్యంలో ఈరోజు విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బల్ల హరీష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కొరత, ఉపాధ్యాయుల ఖాళీలు, తగిన విద్యా సామగ్రి లేకపోవడం వల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో పరిస్థితి మరింత దయనీయంగా ఉందని, ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా కార్పొరేట్ మరియు ప్రైవేట్ పాఠశాలలు విద్యను పూర్తిగా వ్యాపారంగా మార్చి విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులపై అధిక ఫీజుల భారం మోపుతున్నాయని విమర్శించారు. విద్య హక్కు అయినప్పటికీ, కొన్ని ప్రైవేట్ విద్యాసంస్థలు అధిక ఫీజులు వసూలు చేస్తూ మధ్యతరగతి మరియు పేద కుటుంబాలను ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేస్తున్నాయని అన్నారు. ప్రభుత్వం ఇటువంటి పాఠశాలలపై కఠిన చర్యలు తీసుకుని ఫీజు దోపిడీని అరికట్టాలని కోరారు.కొత్త విద్యా సంవత్సరం ప్రారంభమైన మొదటి రోజునే ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ మరియు స్కూల్ యూనిఫామ్‌లు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని తెలిపారు. విద్యార్థులు విద్యాభ్యాసంలో ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా అన్ని సౌకర్యాలను ముందుగానే సిద్ధం చేయాలని సూచించారు. ముఖ్యంగా పేద మరియు గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు. అలాగే





ప్రైవేట్ పాఠశాలల్లో పేద విద్యార్థులకు 25 శాతం ఉచిత సీట్లు కేటాయించే విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. విద్యా హక్కు చట్టం ప్రకారం పేద విద్యార్థులకు ఉచిత విద్య అందించాల్సిన బాధ్యత ప్రైవేట్ పాఠశాలలపై ఉందని గుర్తుచేశారు. కానీ అనేక ప్రైవేట్ పాఠశాలలు ఈ నిబంధనలను పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నాయని, ప్రభుత్వం వెంటనే తనిఖీలు నిర్వహించి చట్టాన్ని కచ్చితంగా అమలు చేయాలని కోరారు.ఫీజు నియంత్రణ చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేసి, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా , అనుమతులు లేకుండా నడుస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడే విద్యాసంస్థలను ఉపేక్షించకూడదని అన్నారు. ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి, ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ దీపక్ చారి ,అక్షయ్, ఆదిత్య, సన్నీ ,గణేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# బాలికల విద్యాభివృద్ధికి కేజీబీవీలు పట్టుకొమ్మలు

**-నీట్, జేఈఈ, క్లాట్ కోచింగ్‌లతో నల్గొండ జిల్లా కస్తూరిబా విద్యాలయాల అద్భుత ప్రగతి**

**-ఇంటర్‌లో 71.18%, పదో తరగతిలో 98.47% ఉత్తీర్ణతతో ప్రభంజనం**

**-ఖాళీగా ఉన్న సీట్లను సద్వినియోగం చేసుకోవాలి**

**-జిల్లా జెండర్ ఇక్విటీ కోఆర్డినేటర్ అరుంధతి**

మిర్యాలగూడ,మే 27(ప్రజా జ్యోతి ):కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయాలు జిల్లాలోనే ప్రైవేట్ పాఠశాలలు, కార్పొరేట్ కాలేజీలకు దీటుగా రాణిస్తూ బాలికల విద్యాభివృద్ధికి పట్టుకొమ్మలుగా మారాయని జిల్లా జెండర్ ఇక్విటీ కోఆర్డినేటర్ అరుంధతి కొనియాడారు. కేజీబీవీలలో కేవలం సాధారణ విద్యే కాకుండా నీట్, జేఈఈ, క్లాట్ వంటి జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షలకు ప్రత్యేక కోచింగ్‌లతో పాటు, ఉపాధి అవకాశాలు కల్పించే వృత్తి విద్యా వొకేషనల్ కోర్సులను కూడా విజయవంతంగా అందిస్తున్నామని ఆమె తెలిపారు.నల్గొండ జిల్లాలోని మొత్తం 27 కస్తూరిభా గాంధీ బాలిక విద్యాలయాల్లో 24 విద్యాలయాలను ప్రభుత్వం ఇంటర్మీడియట్ వరకు అప్‌గ్రేడ్ చేసింది. వీటిలో ఎంపీసీ, బైపీసీ, సీఈసీ వంటి జనరల్ కోర్సులతో పాటు, ఎంపీహెచ్‌డబ్ల్యూ,ఎంఎల్‌టి, కంప్యూటర్ సైన్స్ వంటి ప్రతిష్టాత్మక వొకేషనల్ కోర్సులను విజయవంతంగా నిర్వహిస్తున్నారు.

ఫలితాల్లో కేజీబీవీలు అత్యుత్తమ ప్రతిభ

ఇంటర్మీడియట్ ఫలితాల్లో జిల్లా వ్యాప్తంగా కేజీబీవీ విద్యార్థినులు 71.18 శాతం అద్భుత ఉత్తీర్ణత సాధించారు.పదో తరగతి ఫలితాల్లో జిల్లాలోని మొత్తం 27 కేజీబీవీలలో 16 కేజీబీవీలు 100 శాతం ఫలితాలను సాధించి రికార్డు సృష్టించాయి. జిల్లా వ్యాప్తంగా అన్ని కేజీబీవీల సగటు ఉత్తీర్ణత 98.47 శాతంగా నమోదైంది.

అధికారుల సమిష్టి కృషి – నిరంతర పర్యవేక్షణ

జిల్లా విద్యాధికారి భిక్షపతి,జీఈసీఓ అరుంధతి నిరంతర పర్యవేక్షణ, మార్గదర్శకత్వమే ఈ అద్భుత విజయాలకు ప్రధాన కారణమని అధికారులు,ఉపాధ్యాయులు పేర్కొంటున్నారు.ఎంఈఓలు, ప్యానెల్ అధికారులు అందించిన సూచనలతో బోధన సిబ్బంది తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటూ విద్యార్థినులను ప్రణాళికాబద్ధంగా తీర్చిదిద్దారు.

ఉచిత శిక్షణలు-ప్రత్యేక క్యాంపులు

విద్యార్థినుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఈ విద్యా సంవత్సరంలో ఉచితంగా నీట్, జేఈఈ, క్లాట్ పరీక్షలకు కోచింగ్ అందించారు. వీటితో పాటు ఎంసెట్, పాలిసెట్ శిక్షణ తరగతులు, సమ్మర్ క్యాంపులు నిర్వహించారు. పదో తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో వెనుకబడిన విద్యార్థుల కోసం ప్రత్యేక సప్లిమెంటరీ క్యాంపులను సైతం ఏర్పాటు చేసి వారి విజయానికి బాటలు వేశారు.

బాల్య వివాహాల నిర్మూలనే ధ్యేయం

బాలికల విద్యాభివృద్ధి, అక్షరాస్యత పెంపు దిశగా జీఈసీఓ అరుంధతి పలు కీలక సూచనలు చేశారు.జిల్లాలో బాలికల నమోదు శాతాన్ని మరింత పెంచాలని, జిల్లాలో ఎక్కడా కూడా బాల్య వివాహాలు జరగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అధికారులను, పాఠశాల సిబ్బందిని ఆదేశించారు. సిబ్బంది సమిష్టి కృషితోనే కేజీబీవీలు ప్రగతి పథంలో నడుస్తున్నాయని ఆమె అభినందించారు.

అడ్మిషన్లను సద్వినియోగం చేసుకోవాలి

బాలికల సమగ్ర అభివృద్ధికి కేజీబీవీలు కేరాఫ్ అడ్రస్‌గా మారాయని, జిల్లాలోని ప్రతి బాలిక ఈ ఉచిత విద్యా అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ భవిష్యత్తును బంగారు బాటగా మార్చుకోవాలని ఆమె సూచించారు. జిల్లాలోని 24 ఇంటర్మీడియట్ కళాశాలలు, 27 కేజీబీవీ పాఠశాలల్లో పూర్తిస్థాయి అడ్మిషన్లు పొందేందుకు, ఆసక్తి గల విద్యార్థినులు తమకు నచ్చిన కోర్సుల్లో తక్షణమే దరఖాస్తు చేసుకోవాలన్నారు.



# భువనగిరి మున్సిపాలిటీ కార్యలయం వద్ద ఉద్రిక్తత

**బాధితుల మెరుపు ధర్నా**

**తమ ఇండ్లను రోడ్డు వెడల్పు సాకుతో కూల్చుతున్న మున్సిపాలిటీ అధికారులు**

**మహిళా చైర్మన్ కాళ్ళు మొక్కిన కనికరించకుండా**

**సాటి బాధిత మహిళలపై దౌర్జన్యం**

**మానవత్వం మరిచిన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ లు**

**వీధి రౌడిల్లాగా ప్రవర్తన**

**బాధిత మహిళల కడుపులపై తొక్కుకుంటు**

**కౌన్సిల్ సమావేశం లో చొచ్చుకెళ్లిన కౌన్సిలర్ లు**


**అధికార పార్టీ కౌన్సిలర్ ల దౌర్జన్యం నశించాలి అంటూ పెద్ద ఎత్తున నినాదాలు**

భువనగిరి,మే 27 (ప్రజాజ్యోతి)నల్గొండ చౌరస్తా నుండి హైదరాబాద్ చౌరస్తా వరకు రోడ్డు,విస్తరణ బాధితులకు, న్యాయం,చేయాలని బాధితులు,మరియు వివిధ రాజకీయ పార్టీల ధర్నానిన్న భువనగిరి ఎమ్మెల్యే భువనగిరి పట్టణంలోని నల్గొండ చౌరస్తాకు మధ్యాహ్నం,టైంలో విచ్చేసి రోడ్డు విస్తరణకు కొబ్బరికాయ కొట్టి జెసిబి తీసుకొని వచ్చి ఇండ్లను దగ్గర ఉండి కూలగొట్టడం,మొదలుపెట్టడం జరిగింది.కానీ బాధితులకు ఎలాంటి ఇన్ఫర్మేషన్ లేకుండా మరియు,నోటీసులు ఇవ్వ కుండా వారికి న్యాయం చేయకుండా,వారితో ఎలాంటి సంప్రదింపులు జరపకుండా ఇష్టారాజ్యంగా పనిని మొదలు పెట్టడాన్ని వ్యతిరేకిస్తూ అఖిలపక్షం నాయ కులు,బుధవారం బాధితులు చేస్తున్న ధర్నాకు మద్దతుగా నిలవడం జరిగింది.అనంతరం మున్సిపల్ కార్యాలయంలో మధ్యాహ్నం 3 గంటలకు మున్సిపల్,సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని బాధిత కుటుంబాలు మున్సిపల్,ఆఫీస్ దగ్గర అకిలపక్ష నాయకులతో కలిసి నిరసన తెలుపుతు బాధిత కుటుంబాలకు ఏ విధంగా నష్టపరిహారం చెల్లిస్తారో తెలిపిన తర్వాత రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని అన్నారు.గతంలో కూడా భువనగిరి పట్టణంలో అనేక రోడ్డు వెడల్పు కార్యక్రమాలు జరిగాయి.కానీ బాధిత కుటుంబాలను ఒప్పించి అఖిలపక్ష మీటింగ్ ఏర్పాటు చేసి అనంతరం వారికి నోటీసులు,ఇచ్చిన తర్వాత రోడ్డు వెడల్పు కార్యక్రమం చేయడం జరిగింది అదే విధంగా ఇప్పుడు కూడా వారికి న్యాయం చేసుకుంటూ చేయాలని మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా చేస్తూ ఉండగా కాంగ్రెస్ కౌన్సిలర్ల భర్తలు వీధి రౌడీల్ల ప్రవర్తిస్తూ పోలీసుల సహాయంతో బాధిత మహిళలను కొట్టుకుంటూ తన్నుకుంటూ వారిపై నుండి మున్సిపల్ కార్యాల యంలోనికి వెళ్లడం జరిగింది పోలీసులు కూడా బాధిత కుటుంబాలను మరియు అఖిలపక్ష,నాయకులను అక్కడ నుంచి వెళ్ళగొట్టి సమావేశం జరిపారు.









## అక్రమ రవాణా నిరోధం కోసం పోలీసు చర్యలు:ఎస్సై క్రాంతి కుమార్

**తుంగతుర్తి, మే 27,(ప్రజా జ్యోతి):**

పోలీస్ అంటేనే ప్రజలకు ధైర్యం భరోసా కల్పించడంతోపాటు అక్రమ రవాణా నిరోధం కోసం చర్యలు తీసుకుంటున్నట్లు తుంగతుర్తి ఎస్సై క్రాంతి కుమార్ తెలిపారు. బుధవారం తుంగతుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో పసునూరు శివారులో పోలీస్ కట్టడి ముట్టడి తనిఖీ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పాల్గొని వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజలకు మెరుగైన సేవలు అందించడం లక్ష్యంగా భద్రత, భరోసా కల్పించడం లక్ష్యంగా పోలీస్ శాఖ పని చేస్తుందని అన్నారు.బక్రీద్ పండుగ సందర్భంగా గోవులు, పశువుల




అక్రమ రవాణా నిరోధం లో భాగంగా పోలీసు కట్టడి ముట్టడి, నాకాబంది కార్యక్రమం నిర్వహించి తనిఖీలు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ పోలీసు సేవలు అందిస్తున్నామని తెలిపారు. అక్రమ రవాణా అసాంఘిక కార్యకలాపాలు అనుమానిత వ్యక్తుల కదలికుల నిర్మూలన లక్ష్యంగా కట్టడి ముట్టడి కార్యక్రమం నిర్వహించి ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీలు చేశామని అన్నారు. ఈ తనిఖీల్లో భాగంగ ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశాం, పశువులు, గోవుల అక్రమ రవాణా పై నిఘా ఉంచాం, పేలుడు సామాగ్రి, మారణాయుధాలు తరలింపు ఏమైనా జరుగుతుందా అని పరిశీలించడం జరిగిందని తెలిపారు.గంజాయి లాంటివి ఏమైనా తరలిస్తున్నారా అనేది పరిశీలిండం జరిగిందని గంజాయి రవాణా చేసిన వ్యక్తులు మళ్లీ సంచరిస్తున్నారా అనేది ప్రత్యేక నిఘా పెట్టామని తెలిపారు.

## వరి పంట కొయ్య కాలను కాల్చవద్దు

హాలియా,మే27(ప్రజా జ్యోతి)

మండలంలోని పంగవాని కుంట రైతులకు వరి పంట కొయ్యకాలను కాల్చడం వల్ల వచ్చే అనర్థాల గురించి హాలియా డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకురాలు సరిత బుధవారం రైతులకు అవగాహన కల్పించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ రైతు అన్నదాతలు వరి పంట కోసిన తర్వాత పొలాలలో మిగిలిన గడ్డిని త్వరగా తొలగించుకోవడానికి తగలబెట్టడం సాధారణంగా కనిపించే వ్యవహారం.కానీ ఈ పద్ధతి వల్ల నేలకి పంటలకి మన ఆరోగ్యానికి.ఎంతో భారీ నష్టం జరుగుతుందని అన్నారు. శాస్త్రీయంగా చూస్తే గడ్డి దహనం చేస్తే నష్టాలు ప్రయోజనాల కంటే ఎక్కువ అని తెలిపారు. అనంతరం పట్టణంలోని శ్రీ రామకృష్ణ ఫెర్టిలైజర్స్,లక్ష్మీ సీడ్స్ దుకాణాల్లో తనిఖీ చేసి విత్తన నాణ్యత పై పరిశీలన చేశారు.పత్తి విత్తనాలకు ఇన్వాయిస్ స్టాక్ రికార్డులు బిల్ బుక్కులు తనిఖీ చేశారు.ఎరువులు విక్రయించిన రైతులకు విధిగా బిల్లులు ఇవ్వాలని ప్రభుత్వ నిబంధనలు పాటించి ఎటువంటి అక్రమాలకు పాల్పడరాదని సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి యం. వెంకన్న,సర్పంచ్ బద్రి శ్రీను,ఏఈఓ ప్రేమలత,పంచాయతీ కార్యదర్శి రేణుక,మాలగి రెడ్డి వేణుగోపాల్ రెడ్డి,నీలం రవి,బిక్షం రెడ్డి రైతులు పాల్గొన్నారు.



# మర్రిగూడలో టీడీపీకి పూర్వ వైభవం

**-పార్టీ బలోపేతానికి శ్రేణులంతా సమిష్టిగా కృషి చేయాలి**

**-ప్రజా సమస్యలపై పోరాటాలే లక్ష్యం**

**టీడీపీ మర్రిగూడ మండల అధ్యక్షులు దోమల వెంకన్న యాదవ్**

**మర్రిగూడ, మే 27(ప్రజాజ్యోతి ):**

మర్రిగూడ మండలంలో తెలుగుదేశం పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడమే లక్ష్యంగా పనిచేస్తామని టీడీపీ మండల అధ్యక్షులు దోమల వెంకన్న యాదవ్ స్పష్టం చేశారు. మండల కేంద్రంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. నాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీ హయాంలోనే గ్రామీణ ప్రాంతాలు ఎంతో అభివృద్ధి చెందాయని, ఆ ప్రజాదరణను తిరిగి దక్కించుకునేందుకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు.గ్రామ గ్రామాన పార్టీ బలోపేతం మండలంలోని ప్రతి గ్రామంలోనూ తెలుగుదేశం పార్టీకి బలమైన క్యాడర్ ఉందన్న వెంకన్న యాదవ్, రానున్న రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు విస్తృతంగా పర్యటిస్తామని తెలిపారు.నాయకులను సమన్వయం చేసుకుంటూ, పార్టీ కమిటీలను పటిష్టం చేస్తామన్నారు. నారా చంద్రబాబు నాయుడు, లోకేష్ నాయకత్వం పార్టీ సిద్ధాంతాల పట్ల ప్రజల్లో ఉన్న నమ్మకాన్ని క్షేత్రస్థాయికి తీసుకెళ్తామని పేర్కొన్నారు.ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం చేస్తామని మండలంలో నెలకొన్న స్థానిక సమస్యల పరిష్కారం కోసం తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని ఆయన అన్నారు.నిరుద్యోగ, రైతు, సంక్షేమ సమస్యలపై ప్రజల పక్షాన నిలబడి పోరాడతామని,ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను నిలదీస్తూ ప్రజల్లో చైతన్యం తెస్తాంమని అన్నారు.పార్టీ కోసం అహర్నిశలు శ్రమించే ప్రతి కార్యకర్తకూ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని దోమల వెంకన్న యాదవ్ భరోసా ఇచ్చారు.మండలంలో టీడీపీ జెండాను ఎగురవేయడమే ధ్యేయంగా నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా, సమన్వయంతో ముందుకు సాగాలని ఆయన కోరారు..



# తక్వా డ ఇఖ్లాస్‌తో కుర్బానీ---మానవత్వమే

**ఈద్ అల్-అధా సందేశం---మంజుల పత్తిపాటి.**

**ఆలేరు మే 27 ప్రజా జ్యోతి**

మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మంజుల పత్తిపాటి మాట్లాడుతూ ఈద్ అల్-అధా పవిత్ర పండుగ కేవలం ఆనందోత్సవం మాత్రమే కాదని, ఇది తక్వా , సబ్ర్ మరియు త్యాగానికి ప్రతీక అని అన్నారు. ఈ పండుగ ద్వారా మనిషి తన అహంకారాన్ని కుర్బానీ చేసి, నఫ్స్ ను నియంత్రించుకోవాలని తెలిపారు. స్వార్థాన్ని విడిచిపెట్టి, ఇఖ్లాస్ తో జీవించే హృదయంలోనే అల్లాహ్ రహ్మత్ ఉంటుందని ఆమె అన్నారు.
మనిషిని మతంతో కాకుండా మనసుతో కొలవాలని ఈ పండుగ ప్రపంచానికి సందేశం ఇస్తోందన్నారు. ప్రపంచానికి ఇప్పుడు కావాల్సింది సంపద కాదు, ఇన్సానియత్ అని తెలిపారు.
క్రోధాన్ని రహ్మత్‌గా, ద్వేషాన్ని ముహబ్బత్‌గా, అహంకారాన్ని వినయంగా మార్చడమే నిజమైన ఇబాదత్ అని ఆమె పేర్కొన్నారు. అల్లాహ్ రహ్మత్, బరకత్, సలాం ప్రతి హృదయంలో నూరుగా నిండాలని ఆకాంక్షిస్తూ ఈ పవిత్ర పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు.



# ఫోటో క్యాప్చర్ సమస్యలు తొలగించాలి

**పాత విధానమే కొనసాగించాలి**

**ఉపాధి కూలీల ఇబ్బందులు పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్**

**ఆలేరు మే 27 ప్రజా జ్యోతి**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని గుండ్లగూడెం గ్రామంలో ఉపాధి హామీ పనుల వద్ద ఎదురవుతున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జూకంటి పౌలు డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పనుల వద్ద ఫోటో క్యాప్చర్ సరిగా లేకపోవడంతో కూలీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ కారణంగా పలువురు కూలీలు పనులు కోల్పోతుండగా, ఉపాధి హామీ చట్టంలో తీసుకొచ్చిన మార్పులను రద్దు చేసి పాత విధానాన్ని కొనసాగించాలని కోరారు. ఆయన మాట్లాడుతూ ఫోటో క్యాప్చర్ సమస్యల వల్ల అనేక గ్రామాల్లో 10 నుంచి 20 మంది వరకు కూలీలు పనులు చేయలేక తిరిగి వెళు తున్నారని తెలిపారు. నాలుగు నుంచి ఐదు కిలోమీటర్ల దూరంలో పనులు కేటాయించడం వల్ల మండుటెండలో నడిచి వెళ్లి తిరిగి రావడం కూలీలకు భారంగా మారిందన్నారు. గ్రామ పంచాయతీలు, అధికారులు ఆయా గ్రామాల్లో వాహనాల ద్వారా కూలీలను పని ప్రదేశాలకు తరలించే ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు.
పని ప్రదేశాల్లో తాగునీటి సౌకర్యాలు తప్పనిసరిగా కల్పించాలని నిబంధనలు ఉన్నప్పటికీ, చాలా చోట్ల అవి అమలు కావడం లేదన్నారు. కొన్ని ప్రాంతాల్లో రెండు, మూడు నీటి క్యాన్లతో సరిపెడుతున్నారని, కూలీల సంఖ్యకు అనుగుణంగా తాగునీటి సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న నేపథ్యంలో పని సమయంలో కూలీలకు ఏదైనా ప్రమాదం జరిగితే ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలని, ఉపాధి కూలీలకు రూ.10 లక్షల బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకంలో పాత విధానాన్ని కొనసాగించడం వల్ల కూలీలకు ప్రయోజనం ఉంటుందని తెలిపారు.

# బాలికల్లో ఆత్మవిశ్వాసం పెంపే లక్ష్యం

**కిశోర బాలికలకు సైక్లింగ్ శిక్షణ**



చింతలపాలెం మే 27 (ప్రజా జ్యోతి) : చింతలపాలెం మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కిశోర బాలికలకు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైక్లింగ్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సమ్మర్ క్యాంప్‌లో భాగంగా బాలికలకు సైకిల్ తొక్కే విధానంపై శిక్షణ ఇచ్చారు. శిక్షణ కోసం అవసరమైన సైకిళ్లను మండల సమాఖ్య కార్యాలయంలో అందుబాటులో ఉంచినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా బాలికల్లో ఆత్మవిశ్వాసం, స్వీయ రక్షణ భావన పెంపొందించేందుకు ఇటువంటి శిక్షణలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు ఎ. చిలికి, కార్యదర్శి నారమ్మ, కోశాధికారి నాగమణి, ఏపీఎం శేషయ్య, సంఘ బంధం అధ్యక్షులు, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామ సంఘం సభ్యులు, వీఓఏలు, సీసీ, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


# దేశ స్థాయిలో మెరిసిన "శివారెడ్డిగూడెం"

**"సేవాసే సమృద్ధి" జాతీయ సదస్సుకు తెలంగాణ నుంచి ఏకైక ఎంపిక**

**ఆదర్శంగా శివారెడ్డిగూడెం.. అభివృద్ధికి కొత్త దిశ**

**- జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

**భూదాన్ పోచంపల్లి, మే 27 (ప్రజాజ్యోతి):**



యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలంలోని శివారెడ్డిగూడెం గ్రామ పంచాయతీకి అరుదైన గౌరవం లభించింది. భారత ప్రభుత్వ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో అస్సాంలోని గౌహతిలో నిర్వహించనున్న "సేవాసే సమృద్ధి" జాతీయ సదస్సుకు తెలంగాణ రాష్ట్రం నుంచి ఎంపికైన ఏకైక గ్రామ పంచాయతీగా శివారెడ్డిగూడెం నిలిచింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి గ్రామ పంచాయతీ ప్రతినిధులను అభినందించారు. శివారెడ్డిగూడెంను ఆదర్శంగా తీసుకుని జిల్లాలోని ఇతర గ్రామ పంచాయతీలు కూడా అభివృద్ధి దిశగా పనిచేయాలని సర్పంచులకు సూచించారు.
ఈ నెల 28న గౌహతిలో జరిగే జాతీయ సదస్సులో జిల్లా ప్రజా పరిషత్ సీఈఓ, జిల్లా పంచాయతీ అధికారి, డివిజనల్ పంచాయతీ అధికారి, డీఎల్పీవో, ఎంపీడీవో, మండల పంచాయతీ అధికారి, శివారెడ్డిగూడెం సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొననున్నారు. గ్రామం జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# ఎస్ ఐ ఆర్ కు అన్ని రాజకీయ పక్షాలు సహకరించాలి.. ఆర్డీఓ రమణారెడ్డి

**మిర్యాలగూడ, మే 27, ( ప్రజాజ్యోతి ):**

ఓటర్ జాబితా విస్తృత సవరణ (ఎస్ఐఆర్) వచ్చే జూన్ 15 నుండి అక్టోబర్ 10వరకు జరగనున్నదని రాజకీయ పార్టీలు సహకరించాలని మిర్యాలగూడ ఆర్డిఓ, ఓటర్ నమోదు అధికారి ఎస్. రమణారెడ్డి కోరారు. బుధవారం సాయంత్రం స్థానిక రెవిన్యూ డివిజన్ కాన్ఫరెన్స్ హాలులో జరిగిన రాజకీయ పార్టీల నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓటర్ జాబితాలో దొర్లిన తప్పులు సరి చేసుకోవడానికి, నూతన ఓటర్ గా నమోదుకు జూన్ 25 నుండి జులై 26 వరకు





ఫారం 8 తీసుకుంటారని, జులై 30న ముసాయిదా జాబితా ప్రదర్శిస్తారని, ఆగష్టు 31న అభ్యంతరాలు స్వీకరించి సెప్టెంబర్ 28న తుది జాబితా ప్రచురిస్తారని తెలిపారు. అదేవిదంగా బూత్ లెవెల్ ఏజెంట్ల నియామకానికి పేర్లు సమర్పించాలని పార్టీ నేతలను కోరారు. ఎస్ఐఆర్ కోసం జరుగుతున్న మ్యాపింగ్ కాని వారు 12 రకాల గుర్తింపు కార్డులలో ఏదో ఒకటి సమర్పించి ఓటర్ గా నమోదు కావాలని కోరారు. సమావేశంలో తహసీల్దార్ పి. శ్రీనివాస్, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ రింగు ప్రవీణ్ కుమార్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు సజ్జల నాగిరెడ్డి, సిపిఎం పట్టణ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతంరెడ్డి, తెలంగాణ జనసమితి నియోజకవర్గం కన్వీనర్ క్రాంతికుమార్, ఎఐఎంఐఎం జిల్లా సహాయ కార్యదర్శి సయ్యద్ ఫారుక్, బిఎస్పీ నాయకులు ఎస్కె గాలిబ్ లు పాల్గొన్నారు.

# విద్యుత్ నగర్ కాలనీలో నూతన ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు

**పరిష్కారమైన లోవోల్టేజ్ సమస్య..**

**కార్పొరేటర్ గుమ్ముల జానకి మోహన్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన కాలనీవాసులు..**

నల్గొండ టౌన్, 27 (ప్రజా జ్యోతి): నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ లోని 13వ డివిజన్ విద్యుత్ నగర్ కాలనీలో నూతన ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటుతో ఎట్టకేలకు విద్యుత్ లో-వోల్టేజ్ సమస్య



పరిష్కారమైంది. 13వ డివిజన్ కార్పొరేటర్ గుమ్మల జానకి మోహన్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి ల దృష్టికి తీసుకుపోవడంతో వారు నూతన ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేయించడంతో కాలనీలో ఉన్న లో వోల్టేజ్ సమస్య పరిష్కారం అయింది. కార్పొరేటర్ గుమ్ముల జానకి మోహన్ రెడ్డి కి, నల్గొండ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గుమ్ముల మోహన్ రెడ్డి కాలని వాసులందరూ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ అధికారులు మరియు విద్యుత్ నగర్ కాలనీ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కంచరకుంట్ల వెంకటరెడ్డి, బండ శ్రీనివాస్ రెడ్డి,గోగిరెడ్డి యాదగిరి రెడ్డి, కత్తుల రాంబాబు,పాలాది సంపత్,చెరుపల్లి మురళి, బొజ్జ వెంకన్న,కొప్పుల వెంకటరెడ్డి,రమేష్ గౌడ్, వెంకట్ గౌడ్,గుజ్జుల నాగిరెడ్డి, శ్రీకాంత్,గోవర్ధనగిరి, కాలనీవాసులు పాల్గొన్నారు.

# స్వతంత్ర భారతాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత చాచా నెహ్రూ దే - ఎమ్మెల్యే బిఎల్ఆర్

**మిర్యాలగూడ, మే 27,( ప్రజాజ్యోతి ):**

ఆంగ్లేయుల చెర వీడిన స్వతంత్ర భారతాన్ని పారిశ్రామికంగా సాంకేతికంగా అభివృద్ధి పథంలో నడిపిన ఘనత మాజీ ప్రధాని జవహర్లాల్ నెహ్రూ దేనని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) అన్నారు. నెహ్రూ 62వ,వర్ధంతి సందర్భంగా స్థానిక క్యాంపు కార్యాలయంలో నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ



పురోభివృద్ధికి అవసరమైన ఐఐటి లు, ఏఐఐఎంఎస్, భారీ ప్రాజెక్టులు, పరిశ్రమల స్థాపన ఆయనే పునాది వేశారని గుర్తు చేశారు. భారతదేశంలో లౌకికవాదం ప్రజాస్వామ్య విలువలు బలంగా నిలబడటానికి నెహ్రూ చేసిన కృషి అనన్య సామాన్యమైనదన్నారు. నెహ్రూ ఆశయాల స్ఫూర్తిగా నేటితరం నాయకులు కార్యకర్తలు దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సైదా నాయక్, మాజీ కౌన్సిలర్ రుణాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# ప్రజా సంస్కృతి ఉత్సవాలు జయప్రదం చేయండి

**నల్లగొండ, మే 27 (ప్రజా జ్యోతి):**

ప్రజానాట్యమండలి నల్లగొండ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి అధ్యక్షతన దొడ్డి కొమరయ్య భవనంలో జరిగింది ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కట్ట నరసింహ మాట్లాడుతూ జూన్ 8 నుండి 20 వరకు ప్రజా సంస్కృత ఉత్సవాలు నిర్వహించాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారుఅంతరించిపోతున్న జానపద గ్రామీణ కలలను కాపాడుకోవడం కళాకారులను ప్రోత్సహిస్తూ ప్రతి గ్రామాన ప్రజా సంస్కృతి ఉత్సవాలు నిర్వహించడం కళాకారుల కర్తవ్యం గా ముందుకెళ్లాలని అదేవిధంగా వృత్తి కళాకారులకు జీవన ఉపాధి కల్పించుట కొరకు కళాకారులకు ఎన్నికల ముందు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు ప్రజా సంస్కృతిక



ఉత్సవాలలో జానపద కళాకారులు పాల్గొని జయప్రదం చేయవలసిందిగా ఆయన కోరారు ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున ప్రజానాట్యమనలి జిల్లా అధ్యక్షులు కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి,కుమ్మరి శంకర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాద సైదులు అమరగంటి ఐలయ్య పల్లె ప్రసాద్ చిలుకూరు బిక్షం చింతల విజయ మేడి అంజమ్మ జిల్లా కమిటీ సభ్యులు దండు శంకర్, పున్నం శ్రీను, పగిళ్ల యాదయ్య మాధవి దాసరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పేరబోయినగూడెంలో అక్రమ ఇసుక నిల్వలపై ఉక్కుపాదం

## - జిల్లా కలెక్టర్ ఆదేశాలతో 22 ఇసుక కుప్పలు సీజ్

**నాగారం మే27 ప్రజా జ్యోతి.**

నాగారం మండలం పేరబోయినగూడెం గ్రామ పరిధిలోని బిక్కేరు వాగులోని అర్ధ రాత్రి అక్రమ నిల్వ చేసిన ఇసుక పై రెవెన్యూ, మైనింగ్ శాఖ అధికారులు సంయుక్తంగా బుధవారం విస్తృత తనిఖీలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మైనింగ్ టెక్నికల్ అసిస్టెంట్ వెంకన్న ఆధ్వర్యంలో జరిగిన ఈ తనిఖీల్లో గ్రామ పరిసర ప్రాంతాల్లో అక్రమంగా నిల్వ ఉంచిన 22 ఇసుక కుప్పలను అధికారులు గుర్తించి సీజ్ చేశారు. గ్రామంలో కొంతకాలంగా అక్రమ ఇసుక నిల్వలు కొనసాగుతున్నాయనే సమాచారం అందడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. తనిఖీల సందర్భంగా ఇసుక నిల్వలకు సంబంధించిన సరైన అనుమతులు లేకపోవడంతో వెంటనే సీజ్ చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. అక్రమ ఇసుక రవాణా, నిల్వలపై ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోందని, నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో తహసీల్దార్ దేవేందర్, ఆర్ఐ శ్రీధర్, జీపీఓ వెంకన్న, ఎస్ఆర్వోలు బాబు, రవి తదితర అధికారులు పాల్గొన్నారు. గ్రామంలో అక్రమ మైనింగ్ కార్యకలాపాలపై నిరంతర పర్యవేక్షణకొనసాగుతుందని అధికారులు స్పష్టం చేశారు.



# పని ప్రదేశాల్లో లైంగిక వేధింపుల చట్టం (పోష్) పై అవగాహన

మిర్యాలగూడ,మే 27, ( ప్రజాజ్యోతి ):

ప్రజాపాలన ప్రగతినివేదిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ అర్బన్ ఐసిడిఎస్ పిఓ రేఖల మమత ఆదేశాల మేరకు బుధవారం ఇస్లాంపురం సెక్టర్ పరిధి సుందర్ నగర్,గాంధీనగర్ సెక్టార్ షాబునగర్, రాంనగర్, అన్నారం సెక్టార్ రాజీవ్ నగర్ అంగన్వాడీ కేంద్రాల పరిధిలో పని ప్రదేశాలలో లైంగిక వేధింపుల నివారణ చట్టపరమైన బాధ్యతలకుసంబంధించిన యజమానులు, ఉద్యోగులు హెచ్ఆర్ నిపుణులలో పిఓఎస్ హెచ్ చట్టం- 2013 పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.మునిసిపల్ కౌన్సిలర్ బూడిద సైదులు మాట్లాడుతూ మహిళలు ఉద్యోగాలు చేసే ప్రదేశాల్లో కానీ





కూలి పనికి వెళ్లే ప్రదేశాల్లో కానీ ఎవరైనా లైంగిక వేధింపులకు పాల్పడినట్లయితే భయపడకుండా షీ టీం వారికి 181 నెంబర్ కు కాల్ చేసి ధైర్యంగా చెప్పాలన్నారు. ఆయా అంగన్వాడీ కేంద్రాల్లో ఐసిడిఎస్ సూపర్వైజర్లు కె.నాగమణి,ఎండి.నజీమాబేగం, నిహారికలు మాట్లాడుతూ మహిళలు పనిచేసే ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, షాపింగ్ మాల్స్ లో కూలి చేసే యజమాను లలో ఎవరైనా మహిళలను లైంగిక వేధింపులకు గురిచేస్తే పిఓఎస్హెచ్ చట్టం2013 ప్రకారం శిక్షకు అర్హులు అవుతారని ప్రతి చట్టం గురించి అందరూ తెలుసుకొని నిర్భయంగా చట్టానికి తెలియచేయాలన్నారు. అనంతరం ప్రతి కార్యాలయంలో మహిళల గౌరవం భద్రత సమానత్వాన్ని పరిరక్షిస్తామని ప్రతిజ్ఞ చేశారు. అన్ని రకాల లైంగిక వేధింపులను నివారించడానికి నిషేధించడానికి వాటిపై ప్రతిస్పందించడానికి మేము కట్టుబడి ఉన్నామని సురక్షిత గౌరవప్రద, సమ్మిళితమైన కార్యాలయ వాతావరణాన్ని కల్పిస్తామని, బాధితులు నిర్భయంగా మాట్లాడేలా ప్రోత్సహిస్తామని పిఓఎస్హెచ్ చట్టం 2013 ప్రకారం సరైన పరిష్కార యంత్రాంగాల ద్వారా న్యాయం జరిగేలా చూస్తామని, ప్రతి వ్యక్తిని గౌరవంగా చూస్తామని, వివక్ష బెదిరింపులు వేధింపులు లేని కార్యాలయ వాతావరణానికి దోహదపడతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలోఅంగన్వాడీ టీచర్స్ జి.సరిత. ఎ.ఝాన్సీ ఎం.సువర్ణ వసంత ఆర్పిలు కె.రజిత.జి.అరుణ, మాధవిలత, షాహెద, ఝాన్సీ,అంగన్వాడి హెల్పర్స్ స్వరూప రాణి, సునీత, నాగమ్మ కిశోర బాలికలు తల్లిదండ్రులు యువకులు వార్డ్ పెద్దలు పాల్గొన్నారు.

# క్యాన్సర్ ఏ స్టేజ్ లో ఉన్నా... భయం వద్దు...!

## అధునాతన చికిత్సలు అందుబాటులోకి వచ్చాయి

### – సికింద్రాబాద్ యశోద ఆసుపత్రి ప్రముఖ క్యాన్సర్ వైద్య నిపుణుడు డాక్టర్ సుమంత్ కుమార్ మల్లుబట్టు

మిర్యాలగూడ, మే27,( ప్రజాజ్యోతి ):

మందులేని రోగం గా ప్రజలను వణికిస్తున్న వ్యాధులలో క్యాన్సర్ ఒకటని, కానీ ఏ స్టేజ్ క్యాన్సర్ నైనా తగ్గించే అధునాతన వైద్య పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చిందని క్యాన్సర్ కు ప్రజలు భయపడాల్సిన పని లేదన్నారు ప్రముఖ క్యాన్సర్ వైద్యం నిపుణుడు సికింద్రాబాద్ యశోదా లో పనిచేస్తున్న ఆంకాలాజిస్ట్, హేమటాలజిస్ట్ డాక్టర్ హేమంత్ కుమార్ మల్లుబట్టు . బుధవారం మిర్యాలగూడ పట్టణంలోని స్థానిక స్వాగత్ గ్రాండ్ లో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ ప్రస్తుత ఆధునిక సమాజంలో వేగంగా మారుతున్న జీవనశైలితో వస్తున్న వ్యాధులలో క్యాన్సర్ ఒకటన్నారు. గతంలో క్యాన్సర్ వస్తే ఇక మనిషి పని అయిపోయినట్లే అనే అపోహ ఉండేదని కానీ పెరుగిన ఆధునిక వైజ్ఞానం తో కీమోథేరఫీ, రేడియేషన్ చికిత్సలు ఉండేవని ప్రస్తుతం ఇంకా అడ్వాన్స్ టెక్నాలజీతో ఇమ్యునో థెరపీ, టార్గేటెడ్ థెరపీ లాంటి వైద్య చికిత్స విధానాలు అందుబాటులోకి వచ్చాయన్నారు. ఈ వైద్య విధానం, టెక్నాలజీ సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలోఅందుబాటులో ఉందన్నారు. ప్రత్యేక పరీక్షల ద్వారా క్యాన్సర్ ఏ స్టేజిలో ఉందో తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. క్యాన్సర్ వచ్చిన ప్రతి ఒక్కరికి ఒకే విధమైన చికిత్స అవసరం ఉండదని అన్నారు. కొందరికి టాబ్లెట్ ద్వారా క్యాన్సర్ తగ్గించే వెసులుబాటు ఉంటుందన్నారు. దీనిని టార్గెటెడ్ థెరపీ అంటారని, టాబ్లెట్ వేయడం వలన శరీరంలో క్యాన్సర్ కణాలు ఎక్కడుంటాయో వాటిపైనే ప్రభావం చూపిస్తుందని, మిగిలిన అవయవాలకి ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా పనిచేస్తుందని అన్నారు. బోన్మెరో విధానంతో పాడైన అవయవాలను బాగు చేసేందుకు టీ సెల్స్ ను సేకరించి వాటికి బూస్ట్ చేసి తిరిగి రోగి శరీరంలోకి ఎక్కించడం ద్వారా క్యాన్సర్ కణాలను నాశనం చేసే విధానం అందుబాటులో ఉంటుందన్నారు. జెనెటిక్ టెస్టు ద్వారా రోగి స్టామినా అంచనా వేసి ట్రీట్మెంట్ అందించడం జరుగుతుందన్నారు. మిర్యాలగూడ పరిసర ప్రజలకు అందుబాటులో ఉండేందుకు ప్రతినెల రెండవ, నాల్గవ,




బుధవారాలలో మిర్యాలగూడ పట్టణంలోని సూర్య ల్యాబ్ అండ్ డయాగ్నస్టిక్ సెంటర్ లో తాను అందుబాటులో ఉంటానని డాక్టర్ సుమంత్ తెలిపారు. ఈ అవకాశాన్ని మిర్యాలగూడ పరిసర ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ యశోద హాస్పిటల్స్ మేనేజర్ సుదర్శన్ రెడ్డి, టీం మేనేజర్ సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# పిడుగు పాటుకు పాడి గేదె మృతి

**రూ.1.50 లక్షల విలువైన పాడిగేద కోల్పోయిన రైతు కుటుంబం**

**జీవనోపాధి దెబ్బతిందంటూ ప్రభుత్వ సహాయం కోరుతున్న బాధితులు**

కొండమల్లేపల్లి, మే 27, (ప్రజాజ్యోతి):

కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని గాంధీనగర్ శివారులో మంగళవారం కురిసిన అకాల వర్షం విషాదాన్ని మిగిల్చింది. మండలానికి చెందిన నల్లగాసు మల్లేష్ తండ్రి నారయ్యకు చెందిన వ్యవసాయ పొలం వద్ద మేత మేస్తున్న పాడి గేదెపై పిడుగు పడడంతో అది అక్కడికక్కడే మృతి చెందింది.మృతి చెందిన పాడిగేద విలువ సుమారు రూ.1,50,000 వరకు ఉంటుందని కుటుంబ సభ్యులు తెలిపారు. వ్యవసాయం పెద్దగా కలిసిరాకపోవడంతో గేదెలను పెంచుతూ, పాలు అమ్ముకుని కుటుంబాన్ని పోషించుకుంటున్నామని



రైతు కుటుంబం ఆవేదన వ్యక్తం చేసింది.ఒక్కసారిగా పిడుగు పాటుకు పాడిగేద మృతి చెందడంతో తమ జీవనోపాధి దెబ్బతిందని, తీవ్ర ఆర్థిక నష్టం వాటిల్లిందని కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. ప్రభుత్వం స్పందించి తమ కుటుంబాన్ని ఆదుకుని నష్టపరిహారం అందించాలని బాధిత రైతు వేడుకుంటున్నారు.

# ఈదురు గాలుల బీభత్సం లేచిపోయిన హోటల్ పైకప్పు

కోదాడ టౌన్, మే 27 (ప్రజా జ్యోతి):

కోదాడ పట్టణ సమీపంలోని దుర్గాపురం క్రాస్ రోడ్డు వద్ద మంగళవారం కురిసిన అకాల వర్షం, ఈదురు గాలులు తీవ్ర బీభత్సాన్ని సృష్టించాయి. గాలుల ధాటికి ఇక్కడ నిర్వహిస్తున్న ఒక హోటల్ పైకప్పు రేకులు పూర్తిగా లేచిపోయి భారీ నష్టం వాటిల్లింది. ప్రమాద సమయంలో హోటల్లో ఉన్నవారంతా అప్రమత్తమై సమయానికి బయటకు పరుగులు తీయడంతో పెద్ద ప్రాణాపాయం తప్పింది.ఈ ప్రమాదంలో హోటల్లోని ఫ్రిజ్‌లు, కూలర్లు, ఫ్యాన్లు, వంట సామాగ్రితో పాటు పైకప్పు రేకులు పూర్తిగా ధ్వంసమయ్యాయి. సుమారు రూ.5 లక్షల వరకు ఆస్తి నష్టం వాటిల్లిందని హోటల్ యజమాని జమళ్ళపూడి వేణు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం, సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి నష్టాన్ని అంచనా వేసి, తమను ఆర్థికంగా ఆదుకోవాలని బాధితుడు కన్నీరుమున్నీరయ్యాడు.



# ప్రజలకు మరింత చేరువగా పోలీస్ సేవలు అందించాలి..

## జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్

### రౌడీ షీటర్లు, పాత నేరస్తుల కదలికలపై నిరంతరం నిఘా..

### శాంతిభద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు..

### ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి రివార్డులు..

**నల్గొండ టౌన్ మే 27, (ప్రజా జ్యోతి):**

ప్రజలకు మరింత చేరువగా పోలీస్ సేవలు అందించాలని నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ సిబ్బందికి సూచించారు. బుధవారం నల్లగొండ టూ టౌన్ పోలీస్ స్టేషన్‌ను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి స్టేషన్ పరిపాలన, శాంతి భద్రతల నిర్వహణ, నేర నియంత్రణ చర్యలు, రికార్డుల నిర్వహణ, సిబ్బంది పనితీరును సమగ్రంగా పరిశీలించారు. ఈ సందర్భంగా స్టేషన్‌లో నమోదైన వివిధ కేసులకు సంబంధించిన ఎఫ్ఎ.ఆర్ రిజిస్టర్లు, కేస్ డైరీలు, పెండింగ్ మరియు ఇతర కేసుల వివరాలను స్థితి తదితర అంశాలను ఎస్పీ పరిశీలించారు.రికార్డుల వివరాలు, కేసుల పరిష్కారాలపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. కేసుల పత్రాలు సక్రమంగా నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు. రాత్రి వేళల్లో బ్లూ కోర్ట్స్, పెట్రోలింగ్ పార్టీలు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ పట్టణంలో రద్దీ ప్రాంతాలు అనుమానిత వ్యక్తులు, రౌడీ షీటర్లు, పాత నేరస్తుల కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని, శాంతిభద్రతలకు భంగం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.గంజాయి, డ్రగ్స్, జూదం, అక్రమ మద్యం పై ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించాలని ఆదేశించారు.ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. అనంతరం వివిధ విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి రివార్డులు ప్రకటించారు. ఎస్పీ వెంట డీఎస్పీ కొలను శివరాంరెడ్డి, టూటౌన్ సీఐ రాఘవరావు, ఎస్బీ సీఐ ఆదిరెడ్డి, డీసీఆర్ బీ సీఐ శ్రీను నాయక్, టూ టౌన్ ఎస్సై సైదులు ఉన్నారు.





## కుటుంబ సమస్యలతో వ్యక్తి మృతి

**మఠంపల్లి మే 27 (ప్రజా జ్యోతి)**

మఠంపల్లి మండల కేంద్రానికి చెందిన చాగంటి వీరస్వామి తండ్రి అప్పయ్య వయస్సు 45 సంవత్సరాలు కులం ముదిరాజు కాకతీయ ఫ్యాక్టరీలో పనిచేస్తున్నాడు.ఇతనికి భార్య మరియు ఇద్దరు కుమారులు సంతానంగా కలరు మృతుడు గత కొద్ది రోజుల నుంచి త్రాగుడుకు అలవాటు పడి భార్యను వేధించడం మరియు కొట్టడం లాంటివి చేయడం జరుగుతుంది. ఆదివారం 24-5-2026 నాడు ఉదయం 10 గంటల సమయంలో మృతుడు చాగంటి వీరస్వామి తన భార్య అయిన నాగమణితో గొడవపడి భార్యను ఇంట్లో నుంచి పంపి వేయగా భార్య తన తల్లి గారి ఇంటికి వెళ్లి అక్కడే ఉంటుంది అయితే నిన్న రాత్రి అందాజ 10 గంటల సమయంలో మృతుని ఇంటి నుంచి దుర్వాసన రావడంతో పక్క ఇంటి వాళ్ళు అటు విషయాన్ని మృతుని భార్యకు మరియు మృతుని చెల్లెకి చెప్పగా అందరు కలిసి మృతుని ఇంటికి వచ్చి కాలనీ వాళ్ళ సహకారంతో డోర్ ని పగలగొట్టి చూడగా మతోడు వీరస్వామి ఇంట్లో ఉన్నటువంటి చీర తో ఫ్యాన్ కు ఉరేసుకొని కిందికి వేలాడుతూ చనిపోయి ఉన్నాడు.ఇట్టి మరణంలో ఎవరిపై అనుమానం లేదని మృతులు భార్య నాగమణి ఫిర్యాదు ఇవ్వగా కేసు నమోదు చేసుకొని హుజుర్నగర్ గవర్నమెంట్ హాస్పిటల్ లో పోస్టుమార్టం చేసి తదనంతరం మృతుడి శవాన్ని రక్త బంధువులకు అప్పగించనైనది అనే స్థానిక ఎస్సై బి.ప్రవీణ్ కుమార్ తెలిపారు.



## అనుమతి లేనిది డీజేలు నడపరాదు ఎస్ఐ ప్రవీణ్ కుమార్

మఠంపల్లి మే 27 (ప్రజా జ్యోతి)

మఠంపల్లి మండలం కృష్ణ తండా గ్రామంలో సోమవారం నాడు అందాజా ఉదయం 11 గంటల సమయంలో నిర్వహిస్తున్నటువంటి బొడ్రాయి పండుగ వార్షికోత్సవ సందర్భంగా ఎలాంటి పర్మిషన్ లేకుండా బోనాల ఊరేగింపుకు పెట్టినటువంటి డీజే ను పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చి డీజే ఓనర్ అయినటువంటి భానోతు శ్రీరాములు తండ్రి మేష కృష్ణానగర్ తండా వ్యక్తి పైన ఎఫ్ఐఆర్ నమోదు చేసి అట్టి డీజే ను మరియు అందులో ఉన్నటువంటి జనరేటర్ ను వెహికల్ను సీజ్ చేసి కోర్టులో డిపాజిట్ చేయలేదని స్థానిక ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు. మండల ప్రజలకు తెలియజేసే అటువంటి విషయం ఏమిటంటే మండలంలోని గ్రామాలలో ఎవరు కూడా పెళ్లిళ్లకు పండగలకు జాతర్లకు డీజేలకు అనుమతి లేదు డీజీలు పెట్టడం వల్ల ముఖ్యంగా చిన్నపిల్లలు హార్ట్ ప్రాబ్లమ్ ఉన్నవాళ్లు మరియు ఇతర అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నటువంటి వారికి డీజే సౌండ్ వల్ల చనిపోయే పరిస్థితి ఉంది కాబట్టి ఎవరికి కూడా డీజీలు పెట్టడానికి పర్మిషన్ లేదు ఒకవేళ ఎవరైనా పెడితే వారి పైన చట్ట ప్రకారంగా ఎఫ్ఐఆర్ బుక్ చేసి డీజే ను మరియు వెహికల్ ను సీజ్ చేసి కోర్టులో డిపాజిట్ చేయడం జరుగుతుంది మరియు డీజే ఓనర్లని అందరిని కూడా గౌరవ ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ దగ్గర ఒక సంవత్సరానికి 5 లక్షల పూచికత్తు పైన బైండో వర్ చేయడం జరిగింది కావున ఎవరైనా బైండోవర్ను ఉల్లంఘించి మళ్లీ డీజే లు పెట్టి ఇబ్బంది కలిగిస్తే బైండోవర్ చేసిన 5 లక్షల రూపాయలని డిపాజిట్ చేయించడం జరుగుతుంది ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు.



# ప్రజా ప్రభుత్వం.. ప్రజల పక్షం..

**నూతనకల్.. మే 27 (ప్రజాజ్యోతి):**

ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలను, జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని జరుగుతున్న ప్రతి ఒక్క అభివృద్ధి పని ప్రజలకు తెలియాలని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు.బుధవారం మండల పరిధిలోని యడవల్లి ఆవాస గ్రామమైన గుండ్ల సింగారం వద్దగల పాలేరు వాగుపై 13 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి మాట్లాడారు.సూర్యాపేట నూతనకల్,దంతాలపల్లి ప్రధాన రహదారి పై గత 70 సంవత్సరాల క్రితం నిర్మించిన బ్రిడ్జి శిథిలావస్థకు చేరడంతో వర్షాకాలం వచ్చిన సమయంలో నీరు బ్రిడ్జ్ మీదుగా ప్రవహించడంతోపాటు బ్రిడ్జికి గల స్లాబు పెచ్చులు ఊడిపోయి సువ్వలు బయటికి కనిపించడంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు భయంతో ప్రయాణం చేయడం గమనించి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి, రోడ్లు,భవనాల, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి లకు బ్రిడ్జి దుస్థితిని తెలియజేసి హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి సహకరించాలని కోరడంతో వారు హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణానికి సహకరించినట్లు వారు తెలిపారు.సహకరించిన మంత్రులకి తుంగతుర్తి నియోజకవర్గ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. వర్షాకాలం సమీపిస్తున్నందున బ్రిడ్జి నిర్మాణ పనులను త్వరితగతిన చేపట్టి పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు.ఉమ్మడి నల్లగొండ, వరంగల్, ఖమ్మం జిల్లాలకు ఇది ప్రధాన రహదారి కావడంతో ప్రయాణికులకు ఇబ్బందులు ఏర్పడతాయని,త్వరితగతిన నిర్మాణ పనులను పూర్తి చేయాలని ప్రజల రవాణాకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా జాగ్రత్తలు వహించాలని అధికారులకు సూచించారు.ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందనీ, ప్రజా ప్రభుత్వ పాలనలో జరుగుతున్న అభివృద్ధి పనులను సంక్షేమ పథకాలను గురించి ప్రతి ఒక్క కార్యకర్త ప్రజలకు తెలియజేయాలని పేర్కొన్నారు. పని చేసి చూపించడంతోపాటు ప్రజలకు ఆ పనుల గురించి తెలియజేసినట్లయితే ప్రభుత్వం పై ప్రజలకు గౌరవం పెరుగుతుందని అన్నారు. అనంతరం తెలంగాణ ఉద్యమంలో తనతో పాటు చురుగ్గా పాల్గొని సహకరించిన తన సహచరుడు తీగల మల్లారెడ్డిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి,వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న,పిఎసిఎస్ చైర్పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి,తుంగతుర్తి పిఎసిఎస్ చైర్మన్ గుడిపాటి సైదులు,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పసుల అశోక్ యాదవ్,తుంగతుర్తి సేవాదళ్ అధ్యక్షులు పాల్వాయి నాగరాజు, సర్పంచులు జటంగి సరిత కృష్ణ యాదవ్,గుగులోతు కృష్ణ నాయక్,అనంతుల శ్రీనివాస్,పాండవుల లింగన్న, జటంగి సరిత గణేష్ యాదవ్ మండల ప్రధాన కార్యదర్శి బంటు బద్రి,జిల్లా నాయకులు కట్ట మల్లారెడ్డి,దరిపల్లి వీరన్న, ఎలిమినేటి కృష్ణ ప్రశాంత్, నకిరేకంటి వెంకన్న,గుణగంటి వెంకన్న, ఓ బి సి ఎస్ సి సెల్ మండల అధ్యక్షుడు కారంగుల రాజు క్రాంతి సైదులు గణేష్ తహసిల్దార్ శ్రీనివాసరావు,ఎంపీడీవో సునీత, ఈ ఈ, సీతారామయ్యడి ఈ, పద్మావతి ఏఈ లు, ఆయా శాఖల అధికారులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఈనెల 31 వరకు జిల్లాలో దాన్యం సేకరణను పూర్తి చేస్తాం

**జిల్లాలో ఇప్పటివరకు 1663 కోట్ల రూపాయల విలువ చేసే 6 లక్షల 96218 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు**

**జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్**

**రాష్ట్ర పౌరసరఫరాలు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావుతో కలిసి రబీ ధాన్యం సేకరణ పై అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, పౌరసరఫరాల శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్**

**నల్గొండ మే 27(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

రబీ ధాన్యం సేకరణలో భాగంగా నల్గొండ జిల్లాలో ఇప్పటివరకు



1663 కోట్ల రూపాయల విలువ చేసే 6 లక్షల 96218 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి కి తెలియజేశారు. బుధవారం రాష్ట్ర పౌరసరఫరాలు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావుతో కలిసి హైదరాబాద్ నుండి రబీ ధాన్యం సేకరణ పై అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, పౌరసరఫరాల శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలో రబీ ధాన్యం సేకరణ ప్రక్రియను జిల్లా కలెక్టర్ వివరిస్తూ ఇంకా 46,312 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనాల్సి ఉందని తెలిపారు. రబీ ధాన్యం కొనుగోలుకు జిల్లాలో 459 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించగా, ఇప్పటివరకు 202 కొనుగోలు



కేంద్రాలను మూసివేసామని, ఇంకా 257 కొనుగోలు కేంద్రాలు పనిచేస్తున్నాయని, ఈనెల 31 వరకు జిల్లాలో దాన్యం సేకరణను పూర్తి చేస్తామని తెలిపారు. జిల్లాలో ప్రతిరోజు 500 నుండి 550 వరకు లారీలను ఏర్పాటు చేసి ధాన్యాన్ని మిల్లులకు తరలిస్తున్నామని, ప్రతి మిల్లు వద్ద స్టాండ్ బై గా కొన్ని వాహనాలు ఏర్పాటు చేసుకొని రైస్ మిల్లులకు పంపిస్తున్నామని, ఎక్కడ ధాన్యం రవాణా ఆగకుండా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. అంతకుముందు రాష్ట్ర పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తంకుమార్ రెడ్డి మాట్లాడుతూ ఈ నెలాఖరు వరకు రబీ ధాన్యం కొనుగోలును పూర్తిచేయాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోళ్లు చివరి దశకు చేరుకున్నందున చివరి గింజ వరకు కొనుగోలు చేయాలని చెప్పారు. కొనుగోలు కేంద్రాల నుండి మిల్లులకు ధాన్యాన్ని పంపించేందుకు రవాణా సమస్యలు రాకుండా లారీలతోపాటు, సిమెంటు లారీలు, ట్రాక్టర్లు వినియోగించాలని, ఈ నెల 31 తర్వాత కొనుగోలు కేంద్రాలలో ధాన్యం ఉండకూడదని చెప్పారు. మిల్లుల వద్ద అన్లోడింగ్ సమస్యలు లేకుండా చూసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, పౌరసరఫరాల డిఎం రామ్ పతి నాయక్, డిఎస్ఓ వెంకటేశం, మార్కెటింగ్ ఎడి ఛాయాదేవి, తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.





## జిల్లాలో అకాల వర్షానికి తడిసిన వరిధాన్యంను కొంటాం రైతులు ఎవరు ఆందోళన చెందవద్దు .. జిల్లా కలెక్టర్ కె హైమావతి

సిద్దిపేట జిల్లాలోని అన్ని వరిధాన్యం కొనుగోలు కేంద్రాలలో తడిచిన వరిధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుంది. రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ కే. హైమావతి తెలిపారు సిద్ధిపేట జిల్లా కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ యార్డులో అకాల వర్షం వల్ల తడిసిన ధాన్యాన్ని కలెక్టర్ అధికారులతో కలిసి పరిశీలించారు.రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ గత సంవత్సరంలో రభీ సిజన్ లో 3.81 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని తెలిపారు.ఈ సీజన్లో నాలుగు లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోలు చేయడానికి జిల్లాలో 427 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామని తెలిపారు.ఇప్పటివరకు మూడు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని పేర్కొన్నారు ఇంకా లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని తెలిపారు అకాల వర్షం కు తడిసిన ధాన్యాన్ని కొంద్రా కేంద్రాలలో ఉన్న ధాన్యం వివరాలు సేకరిస్తున్నామని తెలిపారు. అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని కొంటామని రైతులు ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని తెలిపారు కలెక్టర్ వెంట అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మరికల్లో పిడుగుపాటుతో రెండు ఎద్దులు మృతి ;

నారాయణపేట జిల్లా మరికల్ మండల కేంద్ర సమీపంలో మంగళవారం అర్ధరాత్రి కురిసిన భారీ వర్షంలో పిడుగు పడిన ఘటనలో రెండు ఎద్దులు చనిపోయాయి. తీలేరు గ్రామానికి చెందిన కుమ్మరి వెంకటన్న సొంత ఎద్దు పిడుగు లాక్కుని మృతి చెందగా, ఆ ఎద్దు సుమారు రూ.80 వేల విలువైనదిగా ఆయన తెలిపారు.అప్పంపల్లి గ్రామానికి చెందిన గోటూరు శేఖర్ రెడ్డి కు చెందిన మరో ఎద్దు కూడా పిడుగునుండి మృతిచెందింది. ఎద్దుల మరణంతో సంబంధించిన రైతుల కుటుంబాల్లో తీవ్ర దుఃఖం నెలకొంది.పరిస్థితిని తెలుసుకునేందుకు స్థానిక అధికారులు ప్రాంతాన్ని సందర్శించి. రైతులు పిడుగు కారణంగా కలిగిన ఆర్థిక నష్టానికి సంబంధిత అధికారులు చర్యలు తీసుకుంటారని ఆశిస్తున్నారు.

## శిబిరంలో పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నివారణకు అవగాహన సదస్సు;

సఖి వన్ స్టాప్ సెంటర్లో మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గ్రామ ప్రజా పాలన --- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాల భాగంగా మహిళా వారోత్సవాల్లో బుధవారం నిర్వహించిన అవగాహన శిబిరంలో పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నివారణకు సంబంధించిన చట్టంపై వివరణాత్మకంగా సూచనలు ఇచ్చారు. శిబిరాన్ని జిల్లా కేంద్రంలోని వివిధ శాఖల్లో పని చేయు మహిళా ఉద్యోగులు, శాఖాధిపతులు, స్థానిక సంస్థల ప్రతినిధులు కోసం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో పని ప్రదేశాల్లో జరిగే లైంగిక వేధింపులపై వర్తించే చట్ట నిబంధనలు, అంతర్గత కమిటీలు, స్థానిక కమిటీలు ఏర్పాటు విధానం, ఆ కమిటీల బాధ్యతలు వివరించారు. ప్రభుత్వ మరియు సంస్థల్లో అవసరమైతే తప్పనిస?గా కమిటీలు ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం, కమిటీ సభ్యుల ఎంపిక, విచారణలో గోప్యతను ఎలా పరిరక్షించాలో స్పష్టం చేశారు.